

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 16




## రాబోయే రెండేళ్లలో...
# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- దేవాదుల ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దే
- గత పాలకుల ఆలోచన విధానంలో లోపం వల్లే ప్రాజెక్టులలో పురోగతి లేదు
- సాగు నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే...
- అసెంబ్లీ వేదికగా చర్చకు కెసిఆర్ సిద్ధమా...?
- కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తాం.... భూసేకరణ సమస్యను అధిగమిస్తాం
- దేవాదుల ప్రాజెక్టు సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ములుగు సూర్య ప్రతినిధి/ కన్నాయిగూడెం, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య ): 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పాలకుల ఆలోచన విధానంలో లోపం వల్లే ప్రాజెక్టులో పురోగతి కనిపించడం లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని తుపాకులగూడెం సమీపంలో నిర్మాణంలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్కతో కలిసి సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రాజెక్టు స్థితిగతులను అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గోదావరి జలాల అంశం కొంతకాలంగా రాజకీయ రంగు దాల్చిందని వ్యాఖ్యానించారు. గత 10 సంవత్సరాల్లో పెండింగ్లో ఉన్న పథకాలను సమయానికి పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఇలాంటి వివాదాలు ఉత్పన్నం కావాల్సిన అవసరం ఉండేదే కాదన్నారు. ఒకే ప్రాజెక్టుపై 1.10 లక్షల కోట్లు ఖర్చు

మిగతా 2లో..



## వెన్నం సోదరులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
### రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల సంతాపం



4 లో



## నేటి నుంచి కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలు

27న స్వామివారి కళ్యాణం

మార్చి 3న బండ్లు తిరుగుట...7న రథోత్సవము

ఆలయ ఈవో - పి.ప్రసాద్

ఆలయ ట్రస్టు చైర్మన్ - చక్రవర్తుల శ్రీనివాసా చార్యులు

8 లో

## కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం
### ఇంగ్లండ్ దేశస్థులు సిమన్, వాలేరీ



6 లో

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సంగీత దర్శకులు ఎస్ తమన్



5 లో

# రాబోయే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం









మొదటి పేజీ తరువాయి..

పెట్టి మిగతా పథకాలను నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు భూసేకరణ, నిర్మాణ పనుల కోసం తీవ్రమైన నిధుల కొరత ఏర్పడిందని తెలిపారు. అయినప్పటికీ అన్ని అడ్డంకులను అధిగమించి వచ్చే 2 నుండి 3 సంవత్సరాల్లో రాష్ట్రంలోని అన్ని పెండింగ్ పథకాలను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 6 వేల కోట్ల అంచనాతో ప్రారంభమైన దేవాదుల పథకం ప్రస్తుతం 18 వేల కోట్ల వ్యయానికి చేరుకుందని వెల్లడించారు. తెలంగాణలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో నీళ్లు, నిధులు సమృద్ధిగా ఉన్నాయని, కానీ గత పాలకుల విధానాల వల్ల పరిస్థితి దెబ్బతిన్నదని ఆయన విమర్శించారు. ఒకే ప్రాజెక్టుపై లక్ష కోట్లు ఖర్చు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర పథకాలను గాలికి వదిలేశారని ఆరోపించారు. భారీగా ఖర్చు చేసి నిర్మించిన ఆ ప్రాజెక్టు నిలకడగా నిలవలేకపోయిందని, అయినప్పటికీ రాష్ట్రంలో వరి దిగుబడి అత్యధికంగా నమోదవుతుండటం రైతుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణా జలాల అంశంపై అసెంబ్లీలో ఇప్పటికే సమగ్ర వివరణ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై విస్తృతంగా చర్చించామని, గతంలో జరిగిన తప్పిదాలను ప్రజలకు తెలియజేశామని చెప్పారు.ఇప్పుడైనా సానుకూల చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. గత 10 సంవత్సరాల్లో వారు చేసిన పనులు, గత 2.5 సంవత్సరాల్లో తాము చేసిన పనులపై సభలోనే బహిరంగంగా చర్చించుకుందామని పిలుపునిచ్చారు. విమర్శలు, ప్రతివిమర్శలు పక్కనపెట్టి అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. అనుభవం ఉన్నవారు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు





చేయవచ్చు కానీ రాష్ట్ర

ప్రయోజనాల విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. కృష్ణా జలాల విషయంలో ఇతర రాష్ట్రానికి సహకరిస్తున్నామనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు





సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ములుగు, భూపాలపల్లి జిల్లా ఎస్పీలు సుధీర్ రాంనాథ్ కేకన్, సిరిశెట్టి సంకీర్తన్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, ములుగు డీఎస్పీ రవీందర్, జిల్లా కలెక్టర్ టీ. ఎస్ దివాకర, ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.









# ఆధ్యాత్మిక చింతనతో సర్వతోముఖాభివృద్ధి

నెక్కొండ,ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య): ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం, సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రాకార మరియు ముఖ ద్వార శంకుస్థాపన ,భూమి పూజ కార్యక్రమానికి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కీ అశోక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిన జీవితంలో ఉద్యోగ వ్యాపార పనులతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక స్వాంతన, మనోవికాసం ఒనగరుతాయన్నారు. వ్యక్తిగత చారి రేఖ సామర్థ్యా లకి దైవానుగ్రహం తోడైతే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని





ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి సంపత్ రావు , కార్యదర్శి కంది నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో ఆలయ ప్రాకార, ముఖ ద్వార నిర్మాణ దాత మల్లంపాటి సంజీవరెడ్డి-పద్మావతి, నవీన్ రెడ్డి-స్రవంతి, డాక్టర్ నరసింహారెడ్డి.. డాక్టర్ సుకన్య రెడ్డి, భాస్కర్ రెడ్డి-రాజ్యలక్ష్మి దంపతులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి ల ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మోడెం రాజు, కీర్తి రాము, యాట పూర్ణ చందర్, పెద్దమ్మల అరవింద్, డెక్క యాకయ్య, బిఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, గరికపాటి కృష్ణారావు, పాపిరెడ్డి, గంధం సుధాకర్, బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్, వేడుకలు

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస సూర్య: భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో స్కాట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీఫెన్ స్మిత్ బెడన్ పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరల్ థింకింగ్ డే కార్యక్రమాన్ని ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ బిక్షమయ్య జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల క్రమశిక్షణ దేశభక్తి పెంపొందుతాయని వారన్నారు. భూపాలపల్లి ఏరియాలో స్కాట్స్ అండ్ గైడ్స్ సేవలు మరింత విస్తృతం చేయవలసిన అవసరం ఉందని, స్కూల్ పిల్లలు ఇప్పటి నుండే క్రమశిక్షణ సేవా భావంతో ఉండడానికి ఈ స్కాట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన





అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, క్లర్క్ శివ, స్కాట్స్ లీడర్స్ వి. శ్రీనివాసరావు, రాజమౌళి, స్వామి, తిరుపతి, సూర్య, రమేష్, స్కాట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్



గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని,గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని మచ్చాపూర్ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ అన్నారు.15వ ఫైనాన్స్ నిధుల నుండి మచ్చాపూర్ గ్రామంలో పైపు లైన్ పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ ప్రారంభించారు. కార్యక్రమం లో గ్రామ వార్డు సభ్యులు సట్ల శ్రీనివాస్,ఎద్దు శ్రీనివాస్,దేశీని అనిల్, మొగసని కేత,నామిండ్ల పరంజ్యోతి,పత్తిపాక లింగమూర్తి, నారాయణ, భాస్కర్,కోల కుమార్,శ్రీనివాస్,యాకయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: తమను గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా ఉంటూ భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా నూ తన పాలకవర్గం పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్‌గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్ ల పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం భారీ ర్యాలీ



**భూపాలపల్లి మున్సిపాలిటి అభివృద్దేలక్ష్యం కావాలి**

**భూపాలపల్లి అభివృద్ధికి 60 కోట్ల నిధులు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళారు.పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతలను విస్మరించరాదని, ప్రజలు కోరుకున్న విధంగా జనరంజకమైన పరిపాలన అందించి, ఎలాంటి అవినీతికి తాగు లేకుండా పారదర్శక పాలన అందించాలని అన్నారు.జనవరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి 60 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నూతన కౌన్సిలర్లు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవకులుగా పని చేయాలని అన్నారు. నగర సమగ్ర అభివృద్ధికి పాలకవర్గం 30 వార్డులలో గెలిచిన కౌన్సిలర్లు అందరు పార్టీలకు



అతీతంగా పనిచేయాలని కోరారు. ఎలాంటి అవకతవకలు అవినీతికి తావు లేకుండా ఏ విషయంలోనైనా చైర్మన్, వైస్ చైర్మన్ తప్పు చేస్తే మిమ్ములను నడిపించడానికి పెద్ద కొడుకుగా ఎమ్మెల్యేగా నేనుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కౌన్సిలర్లంతా కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. మాపై నమ్మకం ఉంచి మాకు ఓట్లేసి గెలిపించిన సబండ వర్గాలకు, భూపాలపల్లి పట్టణ ప్రజలకు నాయకులకు, అధికారులకు, సిపిఐ, సిపిఎం నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటరాజు బాబు, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నూతన కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

**విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





పరకాల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని పేర్కొన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి .సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వెన్నం సోదరులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల సంతాపం**



మహబూబాబాద్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రెడ్యాల గ్రామాన్ని సందర్శించి వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ నెల 11న వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే.సీఎం గ్రామానికి చేరుకుని రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వెన్నం సోదరులైన టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి మరియు బిగ్ టీవీ గ్రూప్ చైర్మన్ వెన్నం విజయ్లను ప్రత్యేకంగా కలిసి ఓదార్చారు.సీఎం పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామ్ చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సీఎం రాకతో రెడ్యాల గ్రామం జనసంద్రంగా మారింది. వెన్నం రాఘవేందర్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్థులు ప్రార్థించారు.



# ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లాలోని తుపాకుల గూడెం జే చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు సందర్శన, పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణాల శాఖ,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) , వరంగల్ ఎంపీ కడియం కావ్య తో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి అధికారులు ప్రాజెక్టుల పురోగతిపై వివరించగా సీఎం మాట్లాడుతూజె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా భూసేకరణ కోసం జూన్ 2వ తేదీలోపు 600 కోట్లు రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలలోపు అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల పంప్ హౌస్ను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల రోజుల్లోపు దేవాదుల పంప్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చిలో మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామని చెప్పారు. శాసనసభ సమావేశాల సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.తెలంగాణలోని అన్ని ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ను ఏర్పాటు చేస్తామన్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం గ్రీన్ ఛానెల్ లో నిధులు మంజూరు చేస్తామని, భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన వరంగల్ కమిషనరేట్

### కాంస్య పథకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: సైబరాబాద్ వేదిక నాల్గగవ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోరట్స్ మీట్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించి క్రీడల్లో తమ సత్తాను చాటారు. ఆరురోజుల పాటు జరిగిన క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మొత్తం 86 పతకాలను సాధించి పథకాల పట్టీకలో మూడవ స్థానంలో నిలిచారు. సాధించిన పతకాల్లో 12 స్వర్ణాలు, 25 రజితాలు,49 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ప్రధానంగా అర్చరీ క్రీడలో అత్యధికంగా ఐదు బంగారు పతకాలతో సహా మొత్తం 13 పతకాలను సాధించి అర్చరీ క్రీడలో తిరుగులేని ప్రదర్శన కనబరిచారు. ఇతర క్రీడల విషయంలో ఇదే రీతిలో వరంగల్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. జూడో క్రీడలో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు నాలుగు రజితా పతకాలను సాధించి జూడో చాంఫియన్ షిప్ రన్నరప్గా ముఖ్య అతిధుల చేతుల మీదుగా ట్రోఫిని అందుకున్నారు. ఇదే రీతిలో బాక్సింగ్, ఆరమ్స్ రెజ్లింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బ్యాట్మెంటెన్, టగ్ ఆఫ్ వార్లో,సైకిలింగ్, స్విమ్మింగ్,హాకీ విభాగాల్లో గతంలో కన్నా మెరుగైన ఆట తీరు చూపించారు. ప్రధానంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ సైతం కాంస్య పతకాన్ని సాధించడం విశేషం. అలాగే పోలీస్ చరిత్రలో ఎన్నడూ పుట్బాల్ క్రీడలో పతకం సాధించని వరంగల్ కమిషనరేట్ ఈ క్రీడల్లో కాంస్య పతకాన్ని సాధించి క్రీడాకారుల్లో జోష్ను నింపారు. ముఖ్యంగా క్రీడల్లో అత్యధికంగా పతకాలను సాధించడానికి వరంగల్ పోలీస్ కమిషనర్ క్రీడాకారులను అందించిన ప్రోత్సహమే ప్రధాన కారణంగా క్రీడాకారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తుం చేసారు.

## దేవాదుల ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఏటూరు నాగారం మండలం దేవాదులకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమీక్ష సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

### ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తన ప్రత్యేక ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ లేకుండా భవిష్యత్తులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం సాధ్యం కాదని ₹జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ అనేది ఆధార్ కార్డు మాదిరిగా ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ అని, ఈ ఐడీ ద్వారా రైతు భూముల పూర్తి వివరాలు సమగ్రంగా నమోదు అవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, అర్హుల గుర్తింపు, నేరుగా లబ్ధి బదిలీ సులభతరం అవుతుందన్నారు . ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా కింది పథకాల రైతు బంధు, ఎరువుల సరఫరా యాప్ ద్వారా. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, వ్యవసాయ యంత్రీకరణ పథకాలు, సబ్సిడీ విత్తనాలు, పంట ప్రదర్శనలు, పంట ఉత్పత్తుల కొనుగోలు, ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు అని అన్నారు. ప్రతి రైతు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తన యూనిక్ ఐడీని పొందాలన్నారు. ఇంకా నమోదు పూర్తి చేయని రైతులు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం, నమోదు ప్రక్రియ పూర్తి చేయుటకు, మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి , పంచాయతీ కార్యదర్శి, గ్రామ వ్యవసాయ సిబ్బంది , లేదా మండల వ్యవసాయ అధికారి లను సంప్రదించవచ్చన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సంగీత దర్శకులు ఎస్ తమన్



హనుమకొండ, ఫిబ్రవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఆదివారం ప్రముఖ సంగీత దర్శకులు ఎస్ తమన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన తమన్ కు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోత్కురి మయూరి రామేశ్వర్రావు, అనంతుల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భముగా తమన్ అమ్మవారికి ప్రత్యక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ ఆశీర్వచన మండపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకంరించి ప్రసాదములు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో జబర్దస్త్ రాకింగ్ రాకేష్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.





# 28న శ్రీ సంత్ సేవాలాల్ 287వ జయంతి ఉత్సవాలు

### ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గుగులోత్ సంతోష్ నాయక్

### ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపు

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 22, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక క్రిష్ణకాలని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం శ్రీ సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా జిల్లా బంజారా ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 28వ తేది శనివారం రోజున ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణకు నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా బంజారా ముఖ్య నాయకులు మాట్లాడుతూ బంజారా సోదర, సోదరీమణులు బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 287వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉత్సవ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గూగులోత్ సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులుగా నంగావత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర తిరుపతి నాయక్, కోశాధికారిగా భూక్య సురేష్ నాయక్, కార్యదర్శులుగా నంగావత్ రాజేందర్ నాయక్, అజ్మీర నవీన్ నాయక్, సహాయ కార్యదర్శిగా బానోత్ నరేష్ నాయక్, మీడియా కన్వీనర్ గా ధరావత్ పభుదాస్, ప్రధాన సలహాదారులుగా విస్లావత్ దేవన్, గౌరవ అధ్యక్షులుగా బానోతు రాజు నాయక్, అజ్మీర సమ్మయ్య గుజోరోత్, గడ్డం రాజు, ముఖ్య సలహాదారులు అజ్మీర జంపన్న, భూక్య రాజు నాయక్ , నంగావత్ నాను, భూక్యా రాజు, అజ్మీర రాజు, సాంస్క ృతిక అధ్యక్షులుగా బోడా రామ్ సింగ్, లావుడియా రఘు, కౌన్సిలర్లు ధరావత్ శారద భాయ్, ఇస్లావత్ రాజు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహిళా విభాగం నాయకులు అంగోత్ సుగుణ, భూక్య సారమ్మ, బోడ పద్మ, లావుడియ పార్వతి, అజ్మీర సునీత, లావుడియ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

### కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించాలి

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ, జిల్లా అధ్యక్షుడు రవి పటేల్




భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ, జిల్లా అధ్యక్షుడురవి పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఈ అమానుష ఘటనను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తోందని దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం మాత్రమే కాకుండా, ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ అన్నారు ఇటువంటి ఘటనపై బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేనియెడల భూపాలపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, ఎన్నికల ప్రణయ్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌటం సురేందర్, జిల్లా కార్యదర్శి మోటాపోతుల సమ్మయ్య, జిల్లా నాయకులు ఏదునూరి స్వామి, రజక పాల్గొంటున్నారు.



# కోటగుళ్లు శిల్ప సంపద అద్భుతం

### ఇంగ్లండ్ దేశస్థులు సిమన్, వాలేరీ

గణపురం రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతమని ఇంగ్లాండ్ దేశానికి చెందిన సిమన్, వాలేరీ లు అన్నారు. శనివారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను చరిత్ర ను రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు.



# తెలంగాణ ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్ విద్యార్థులకి బేస్ లైన్ పరీక్ష

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 22 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల యందు తెలంగాణ ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్ విద్యార్థులకి బేస్ లైన్ పరీక్షను ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ పరీక్ష పరిశీలకులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీస్ నుండి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ పీర్ల కృష్ణ బాబు మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ ఏ ఐ కోఆర్డినేటర్ సిహెచ్ శేష నర్సింహారావు బొల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా ఓపెన్ స్కూల్లో చేరినటువంటి పదోతరగతి





ఇంటర్ విద్యార్థులకు అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసే విధంగా వారిలో ఉన్నటువంటి పరిజ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానం (ఆన్లైన్)ద్వారా బేస్ లైన్ పరీక్షలను తెలుగు ఇంగ్లీషు గణితము సైన్సు సోషల్ విభాగాలలో పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ పరీక్షలకు పదోతరగతి నుండి 63 మంది విద్యార్థులు ఇంటర్ నుండి 71మంది విద్యార్థులు హాజరైనారు. వీరికి ఏప్రిల్ 20 నుండి పరీక్షలు నిర్వహించబడును. తెలియజేయడం జరిగింది





# ఉద్యమకారులను పట్టించుకోకపోతే ఊడగొడతాం



గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): ప్రత్యేక రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన తమను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి ఇప్పటివరకు నెరవేర్చలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందుండి ఉద్యమించిన ఉద్యమ కారులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమౌలో 2001 నుండి రాష్ట్రం ఏర్పడే వరకు అలుపెరుగని ఉద్యమం చేసి తమ ప్రాణాలను, కుటుంబాలను,భార్య పిల్లలను పట్టించుకోకుండా వదిలి అనునిత్యం రాష్ట్ర సాకార స్వప్నంతో ఆర్థికంగా,శారీరకంగా,మానసికంగా 2001 నుండి ఇప్పటి వరకు సుమారు 25 సంవత్సరాలనుండి ఎంతో నష్టపోయామన్నారు. (కాంగ్రెస్ పార్టీ) అధికారంలోకి రాక ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం,నెలకు రూ.25 వేలు గౌరవ వేతనం,డబుల్ బెడ్రూమ్ ఇల్లు,వారి పిల్లలకు ఉచిత విద్య,ఉద్యోగాలలో అవకాశాలు,ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు,బస్సు, రైలులో ప్రయాణం ఉచితౌ,హాస్పిటల్ లో ఉచితంగా చికిత్స ,ఇలాంటి హామీలతో తెలంగాణ రాష్ట్ర పరిపాలన పగ్గాలు చేపట్టారని,తమకు ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు.అధికారం లోకి వచ్చి రెండున్నర ఏళ్లు పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు హామీలు అమలుపరచడం లేదని,మన కంటే ఆర్థికంగా వెనుకబడ్డ రాష్ట్రాలు చతీసఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలు అక్కడ ఉద్యమం చేసిన ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రభుత్వాలు అమలు చేసి నిరూపించాయన్నారు.ఆ రాష్ట్రలకంటే ఎంతో అభివృద్ధిలో ముందజలో ఉన్న ప్రభుత్వం ఇక్కడి ఉద్యమ కారులకు ఎందుకు న్యాయం చేయలేక పోతుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన శాసనసభా సమావేశల్లో తెలంగాణ ఉద్యమ కారుడు పార్లమెంట్ లో తన గళాన్ని విప్పి తెలంగాణ

**250 గజాల ఇంటి స్థలం..నెలకు రూ.25 వేలు గౌరవ వేతనం..డబుల్ బెడ్రూమ్ ఎక్కడ?**

**బిఆర్ఎస్ సంక్షేమ పథకాలే నేటికి కొనసాగుతున్నాయి**

**ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా చూపిస్తాం**

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**

**ఉద్యమకారుల హక్కులకై కృషి చేస్తున్న మంత్రి పొన్నం,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు**

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు - గుర్రం రఘు**

ఉద్యమంలో కీలకంగా పని చేసి సోనియా గాంధీనిని రాష్ట్ర ఏర్పాటుకు ఒప్పించడం లో కీలక పాత్ర పోషించించిన మా బీసీ,ఎస్సీ,ఎస్టీల నాయకులు అయిన ప్రస్తుత రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ అసెంబ్లీలో ఉద్యమకారుల అకాంక్ష లను నెరవేర్చాలని ప్రతిపాదించడం ఆనందధాయకామన్నారు.వారికి తెలంగాణ ఉద్యమకారులందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.అలాగె బీసీ ఉద్యమ కారుడు, ప్రస్తుత పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారులకు దక్కాల్సిన అవకాశాలు పరిశీలించాలని విన్నవించినందుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులందరి నుంచి ప్రత్యేక ఉద్యామిభివందనాలు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని వాటి పైన ప్రజాధానాన్ని దుర్వినియోగం చేస్తూ ఉద్యమకారుల ఆకాంక్షలను దెబ్బతీస్తే తెలంగాణ ఉద్యమకారులు రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పి మీరు కలలు కంటున్నా మరో ఐదేళ్ల పాలనకాంక్షా సౌదాలను కూల్చి వేస్తారని పత్రికా ముఖంగా తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వం (బిఆర్ఎస్ పార్టీ) అందించిన సంక్షేమ ఫలాలే నేటికీ తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. బస్సు క పయ్యా నహీ చేలేగా అంటూ సకల జనుల సమ్మెకు ధన్నుగా నిలిచిన ఆర్టీసీ సంస్థ ను ఉచిత మహిళా ప్రయాణం పేరిట టీజీ ఆర్టీసీ సంస్థ నడ్డి విరుస్తూ ఆర్టీసీ ప్రభుత్వ విలీనౌ అటకేక్కించి కార్మికుల ఉద్యోగభద్రతను గాలికి వదిలేసి ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేస్తూ కార్మికులను గోస పెడుతున్నారన్నారు. ఉచిత పథకాల మభ్యాలు వదిలేసి ప్రజల,నిరుద్యోగ అభ్యర్థుల,యువత ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష

### జనగామ జిల్లా కోఆర్డినేటర్ పి.శ్రీనివాస రావు

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు



తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 1779 మంది దరఖాస్తు చేసుకోగా, మొత్తంగా 1692 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని, 87 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష



నిర్వహించినట్లు తెలిపారు.





## సోమనాథుడిని దర్శించుకున్న 11వ వార్డు కౌన్సిలర్ కర్నే నాగరాజు




తొర్రూర్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన శుభ సందర్భంగా కర్నే నాగరాజు నాగజ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి, ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ, తనను గెలిపించిన వార్డు ప్రజలను, ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యాలతో సుఖ సంతోషాలతో, పిల్లాపాపల్ని చల్లగా చూడాలని సోమనాథుని వేడుకున్నారు. తను చేసే ప్రతి పనిలో, సోమనాథుని, కరుణ కటాక్షాలు తనకు తన కుటుంబానికి, వార్డు ప్రజలకు,ఎల్లవేళలా తోడుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తల్లిదండ్రులు కర్నే సోమయ్య సద్గుణమ్మ, కుమారుడు సాయి రోహన్, దొడ్డ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**దగ్ధమైన ఫైలు.. ఫర్నిచర్**

**సకాలంలో స్పందించిన ఎస్ఐ తాజుద్దీన్, హాస్టల్ విద్యార్థులు**





గోవిందరావుపేట, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆఫీస్ ఫర్నిచర్ తో పాటు స్టోర్ రూమ్ లో నిలువచేసిన పలు ఫైలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆది వా రం కావడంతో ఆఫీస్ లో ఎవరు లేకపోవడం పొగలు వ్యాపించే వరకు సమాచారం బయటకు రాకపోవడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. పొగలు వ్యాప్తి చెదడంతో చుట్టుపక్కల వారు స్పందించడంతోపాటు పసరా ఎస్సై తో పాటు ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన పసరా ఎస్సై తాజుద్దీన్ తన సిబ్బందితోపాటు గ్రామస్తులను అప్రమత్తం చేసి పక్కనే ఉన్న హాస్టల్ విద్యార్థుల సహకారంతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొని రావడంతో పెను ప్రమాదం తప్పింది. ఫైర్ ఇంజన్ రావడంతో మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. కాగా షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం.



# నేటి నుంచి కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలు



గీసుగొండ,ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య):హోలీ పర్వదిన వేళ గిరిజనుల ఆరాధ్య దైవం గల కొమ్మాల జాతర నేటి నుంచి(సోమవారం) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈమేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొమ్మాల జాతర అనగానే రాజకీయ ప్రభల సందడి కనిపించేది.ఇప్పుడు రాజకీయ ప్రభలు ఉంటాయో లేదో వేచి చూడాలి.భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు.హోలి రోజు ఆలయం చుట్టూ గోవిందా గోవిందా నామస్మరణలతో ఎడ్ల బండ్లపై,ఒంటె,గుర్రం,మేక,ఏనుగు వంటి ఆకారాలతో ప్రభ బండ్లతో ఏర్పాటు చేయనున్నారు.మైదాన ప్రాంత గిరిజనులు ఈ జాతరకు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ ప్రాంతంలో పుట్టిన గిరిజనులు ఎక్కడున్నా జాతరకు బంధుమిత్రులతో వచ్చి దర్శించుంటారు. జాతర సమయంలోనే గిరిజనులు పెళ్లి సంబంధాలను కుదుర్చుకోవటం ఆనవాయితీగా వస్తోంది.జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.ఏటా 5 లక్షలకు పైగా భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని అంచనా.

## పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ ప్రధాన ద్వారం నుంచి గుట్ట వరకు సెంట్రల్ లైటింగ్,డివైడర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.కాగా నాచినపెల్లి నుంచి ఆలయం వరకు బీటీ రోడ్డు,గుట్ట చుట్టు రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు

**27న స్వామివారి కళ్యాణం**

**మార్చి 3న బండ్లు తిరుగుట...7న రథోత్సవము**

**ఆలయ ఈవో - పి.ప్రసాద్**

**ఆలయ ట్రస్టు చైర్మన్ - చక్రవర్తుల శ్రీనివాసా చార్యులు**

సిద్ధం చేశారు.వరంగల్ కు 20కి.మీ దూరంలో ఉన్న కొమ్మాల ఆలయాన్ని అభివృద్ధి చేస్తే టూరిజం కేంద్రంగా మారుతుందని భక్తులు పేర్కొంటున్నారు.

## ఆలయ విశిష్టత

వందల ఏళ్ల క్రితం కొమ్మిడి వంశస్థులు ఆలయ గుట్ట సమీపంలో జీవిస్తుండే వారు.కోతకు వచ్చిన మొక్కజొన్న చేనును ఓ రైతు కోయడం ప్రారంభించాడు.ఎంతకు కోత పూర్తి కాకపోవడంతో అలసి అక్కడే చెట్టునీడన కూర్చున్నాడు.అదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ బాలుడు పంట చేనును తాను కోసిపెడతానని,అయితే కోయటానికి కొడ వలి,తాగడానికి దూపబుడ్డి కావాలని కోరుతాడు.సరేనని ఆ బాలునికి కొడవలి ఇచ్చి దూపబుడ్డి కోసం రైతు వెళ్తాడు.తిరిగి వచ్చే సరికి మొత్తం చేను కోసి ఉండటం చూసి ఆశ్చర్య పోతాడు.బాలుడి కోసం వెతకగా కనిపించక పోవడంతో రైతు ఇంటికి వస్తాడు.అదేరోజు రాత్రి ఆ రైతు కలలోకి బాలుడు వచ్చి తాను నరసింహ స్వామి నని ఇక్కడున్న గుట్టపై వెలుస్తున్నానని,ఆలయాన్ని కట్టించాలని చెబుతాడు. ఈ విధంగా ఆలయ నిర్మాణం జరిగిందని స్థలపురాణంలో ఉన్నట్లు ఆలయ అర్చకులు చెబుతారు. 40 అడుగుల ఎత్తులో ఉన్న నల్లరాతి గుట్టపై రాతిగుహలో స్వామివారు వెలియగా అప్పటి నుంచి కొమ్మాల జాతర కొనసాగుతున్నట్లు పేర్కొంటున్నారు.పూర్వకాలంలో పాండవులు కూడా స్వామివారిని పూజించినట్లు స్థల పురాణంలో ఉన్నట్టు అర్చకులు తెలిపారు.

## నేటి నుండి జాతర బ్రహ్మోత్సవాలు

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి(సోమవారం) మార్చి 09 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ధర్మకర్తల ఆలయ ట్రస్టు చైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసా చార్యులు,ప్రధాన అర్చకులు రామ చార్యులు తెలిపారు. 23న అధ్యయ నోత్సవం,24న ప్రబంధ సేవా కాలము,26న అంకురా రోపణం, రక్షాబం ధనం,అగ్నిప్రతిక్ష,27న నిత్య హోమము, ద్వజా రోణము,బలిహరణము,ఎదురుకోళ్ళు రాత్రి స్వామి వారి కళ్యాణం,28న శేష



వాహన,మార్చి 1న నిత్య హోమం,సింహ వాహన సేవ,3న గరుడ సేవ,జాతర ప్రారంభం,4న మొక్కుబడులు,7న రథోత్సవం జరుగుతుందని తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## ఢీ అంటే ఢీ అన్నట్లుగా ప్రభల జోరు....!



కొమ్మాల జాతరంటేనే రాజకీయ ప్రభలకు పెట్టింది పేరు.జాతరలో ప్రభలు నిర్వహించడం అనవాయితిగా వస్తున్న ఒక ఆచారం.అన్ని పార్టీల నాయకులు లక్షల్లో ఖర్చు పెట్టీ వారి యొక్క పార్టీల ప్రభలు భారీ ఎత్తులో ఏర్పాటు చేసి పార్టీ మనుగడను చాటుతారు.ముఖ్యంగా గీసుకొండలో కొండా వర్గం,రేవూరి వర్గాల కార్యకర్తల ప్రభలు ఒకరికి మించి ఒకరు అన్నట్లు ప్రభలు ఏర్పాటు చేస్తారు. బిఆర్ఎస్,బిజెపి సైతం భారీ ఎత్తులో ప్రభలను తీసుకొస్తారు.

---

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: 50 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములు జిల్లాలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా రిజ్వాన్ బాషా షేక్‌ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగామ జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించగా ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు, ట్రాక్టర్లు, నాగలి,పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయన్నారు. రైతులకు నచ్చిన పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు

---

# శ్రీ గుండా బ్రహ్మయ్య స్వామి దేవస్థానం నూతన విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

సంగెం , ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ఆదివారం సంగెం మండలం గవిచర్ల గ్రామంలో శ్రీ గుండా బ్రహ్మయ్య స్వామి దేవస్థానం నూతన విగ్రహా ప్రతిష్టాప కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే




రేవూరి ప్రకాష్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భక్తి భావంతో నిర్వహించిన ఈ విగ్రహా ప్రతిష్ఠాపన గ్రామ ఐక్యతకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆలయానికి శంకుస్థాపన చేసుకొని,ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. దేవుని ఆశీస్సులతో పరకాల పట్టణ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలి అన్నారు.గ్రామ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అని,దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ



ఇచ్చారు.





## ఘనంగా డా.కాళీ ప్రసాద్ జన్మదిన వేడుకలు

గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు జన్మదినన్ని పురస్కరించుకొని గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవిఆధ్వర్యంలో కోట గండి మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం వారు డా. కాళీ ప్రసాద్ రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందికొండ ప్రదీప్,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదారి, కార్యదర్శి మర్రి కుమార్,మాన్ కి బాత్ కో కన్వీనర్ సల్ల, శ్రవణ్,శక్తి కేంద్రం ఇంచార్జ్,మర్రి రాజకుమార్, పసునూటి,అనీల్, గౌతమీ,కోట ఏలీయా,బూత్ అధ్యక్షులు కొంగర రంజిత్,కొంగర శరత్, పొన్నాల నితిన్,పొన్నాల నిఖిల్, ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణం ప్రారంభించిన చల్లా



గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) 15వ డివిజన్, మొగిలిచర్ల గ్రామంలో ఆదివారం శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ నూతన షాపును పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందు బా టులో ఉండడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తాయని పేర్కొన్నారు.షాపు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం,నాయకులు సుంకరి శివ, గోలి రాజయ్య,దొంగల రమేష్,గుర్రం రఘు,గజ్జి రాజు,సిరిసే శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,రైతులు,వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడాలో మోడల్స్ సాధించడం పట్ల హర్షం




కాటారం, ఫిబ్రవరి 22, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడాలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు మెడల్స్ సాధించడం పట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కార్యదర్శి పూతల సమయ్యలు హర్షం వ్యక్తం చేశారు. హనుమకొండ లని జవహర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ పోటీలలో అండర్ 16 షార్ట్ పుట్ గోల్ మెడల్స్ సాధించిన సమన్విత, అండర్ 18 లాంగ్ జంప్ సిల్వర్ మెడలిస్ట్ అన్విత లతో పాటు పలు విభాగాల్లో మోడల్స్ సాధించిన క్రీడాకాలకు ఆదివారం మెమెంటోలు, సర్టిఫికెట్ ప్రధానం చేశారు .ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఐటీ మంత్రి శ్రీధర్ బాబులు క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ,గ్రామీణ మారుమూల క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అథ్లెటిక అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన 1600 మంది అథ్లెట్లు క్రీడాకారులకు పాల్గొనగా విజేతలుగా నిలిచిన వారిని అభినందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు స్టేట్ సెక్రటరీ సారంగపాణి తెలిపారు .ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి ,డివైస్ ఓ అశోక్ క్రీడాభిమానులు నవీన్ రావు, రాంనారాయణ ,మధుకర్ , లక్ష్మణ్ తదితరులు విజేతలైన క్రీడాకారులను అభినందించిన వారిలో ఉన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా విజన్ స్కూల్ మండల స్థాయి సైన్స్ ఫేర్


### పాఠశాల నిర్వాహకులు వెంకటరామారావు బాహుబలేంద్రుని

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 22 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని విజన్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి సైన్స్ ఫేర్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు వెంకటరామారావు బాహుబలేంద్రుని ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సైన్స్ ఫేర్లో వెంకటాపురం మండలానికి చెందిన విజన్ స్కూల్, విశ్వజ్యోతి స్కూల్ వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం సుమారు 450 మంది విద్యార్థులు 160 వినూత్న ప్రాజెక్టులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలపై సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, సామాజిక సమస్యలకు పరిష్కార






మార్గాలు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మండలంలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు సైన్స్ ఫేర్ను సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకత పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ సైన్స్ ఫేర్ విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.







# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




## ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

గణపురం రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కళా ప్రదర్శనలు, రంగురంగుల అలంకరణలతో కళకళలాడింది. ఈ వేడుకలకు ప్రముఖ విద్యావేత్తలు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ప్రార్థన గీతంతో ప్రారంభమై, అనంతరం ప్రధానోపాధ్యాయులు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలను వివరించారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు సాధించిన ప్రతిభను ప్రత్యేకంగా ప్రస్తావించారు.విద్యార్థులు నృత్యాలు, నాటికలు, దేశభక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను





అలరించారు. చిన్నారుల వినోదాత్మక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె.యస్. పరంజ్యోతి నిసా (ఉపాధ్యక్షులు), చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత-రవీందర్ హాజరై విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ ప్రధాన లక్ష్యమని, అవసరమైన మౌలిక వసతులతో పాటు గుణాత్మక బోధన అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గా సంతోష్ నాయక్

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య:సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా గూగులోత్ సంతోష్ నాయక్, ను ఎన్నుకున్నారు. భూపాలపల్లి లోని అంబేద్కర్ స్టేడియంలో శ్రీ సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా జిల్లా బంజారా ముఖ్య నాయకులు సమావేశమై ఈ నెల ఫిబ్రవరి 28 న శనివారం ఉదయం 11 గంటలకు భూపాల పల్లి లోని భారత్ ఫంక్షన్ హాల్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా బంజారా సోదరి సోదరీమణులు బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ 287వ జయంతిని విజయవంతం చేయాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గూగులోత్ సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులుగా నంగావత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా తిరుపతి నాయక్ కోశాధికారిగా భూక్యా సురేష్ నాయక్, కార్యదర్శులుగా నంగావత్ రాజేందర్ నాయక్, అజ్మీర నవీన్ నాయక్, సహాయ కార్యదర్శి గా భానోత్ నరేష్ నాయక్, మీడియా కన్వీనర్ గా ధరావత్ పభుదాస్, ప్రధాన సహోదరులుగా ఇస్లావత్ దేవన్, గౌరవ అధ్యక్షులు బానోతు రాజు నాయక్ అజ్మీర సమ్మయ్య గుజోరోత్ గడ్డం రాజు, ముఖ్య సలహాదారులు అజ్మీర జంపన్న భూక్యా రాజు నాయక్ , నంగవత్ నాను, భూక్యా రాజు, అజ్మీర



రాజు, సంస్కృతిక అధ్యక్షులు బోడా రామ్ సింగ్,లావుడియా రఘు కౌన్సిలర్లు ధరావత్ శారద భాయ్ ఇస్లావత్ రాజు నాయక్, మహిళా విభాగం అంగోత్ సుగుణ, భూక్యా సారమ్మ బోడ పద్మ లావుడియా పార్వతి అజ్మీర సునీత లావుడియా పద్మ,తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రికి గోటితో ఒలిచిన తలంబ్రాలు

గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)భద్రాద్రి సీతారాముల కల్యాణం అంటే ప్రజలకు ఎనలేని భక్తిభావం. అవకాశం ఉన్నవాళ్లు భద్రాద్రి వెళ్లి ఆ కల్యాణాన్ని కనులారా వీక్షించి పులకించిపోతారు.వెళ్లలేని వాళ్లు టీవీల్లో వీక్షిస్తూనే భక్తిభావంతో ఉప్పొంగిపోతారు.సీతారాముల కల్యాణ క్రతువులో వినియోగించే తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది.అలాంటి తలంబ్రాలలో వినియోగించే బియ్యాన్ని గోటితో ఒలిచి స్వామివారికి సమర్పించే అవకాశం గీసుగొండ భక్తులకు గత ఏడాది నుండి దక్కింది.సీతారాముల కల్యాణానికి వడ్లను గోటితో ఒలిచి ఇక్కడి నుంచి పంపించడం ఈ ప్రాంత ప్రజలు తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారు.ఈ మహా సంకల్పానికి గీసుకొండ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అర్చకులు బెజ్జంకి బిక్షపతి పూనుకుని నియమనిష్టలతో నిర్వహిస్తున్నారు.

## పలిమెల మండలానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు

**మంథని డివిజన్ లో కోటి తొమ్మిదివేలు**

**విలువ గల 266 చెక్కుల మంజూరు**

**పలిమెల మండలానికి మూడు చెక్కులు మంజూరు**

పలిమెల ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య : మంథని డివిజన్ లోని పేద ప్రజలు ఆరోగ్య సమస్యల కై సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు పెట్టు కోగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని 266 చెక్కులను మంజూరు చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయక నిధికి మంథని డివిజన్ నుండి పేద ప్రజలు ఖరీదైన వైద్యం కోసం దరఖాస్తు పెట్టు కోగా ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని ఒక కోటి తొమ్మిది వేల విలువగల 266 చెక్కులను మంజూరు చేయించడం జరిగింది అందులో పలిమేల మండలానికి తొంబై తొమ్మిది వేల విలువగా మూడు చెక్కులు మంజూరు అయినట్లు తెలుపగా వారి వివరాలు సిరంగి సునీత వెంకటేశ్ కు 60,000/- వేలు, పెద్దింటి లావణ్య కు 20,000/- వేలు, సిరిశెట్టి హనుమంత్ తండ్రి లక్ష్మయ్య కు 19,000/- వేలు మంజూరు కాగా బాధిత కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కు అన్నిరకాల సహాయ సహకారాలు అందించిన మండల నాయకులకు, మంజూరు చేపించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన ఆరూరి



వర్ధన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం, చెన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బర్ల.సాయిలు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన సూతరి.విష్ణుమూర్తి కుమారుడైన సూతరి. గణేష్ అనారోగ్యంతో చనిపోగా అతని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుల కుమారస్వామి మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, తిరుపతి సురేష్, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, రైతు కరీంనగర్ ఉపసర్పంచ్ క్రాంతి వార్డు సభ్యులు బర్ల రాజు, పాల్గొంటారు.



## ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష

చిట్యాల, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివార నిర్వహించిన గురుకులాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపల్ గోల్కొండ బిక్ష పతి తెలిపారు. రాష్ట్రంలోని గురుకులాలలో ఐదో తరగతి లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు మొత్తం 432 మంది విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షల కు 425 మంది హాజరు కాగా ఏడుగురు పరీక్షకు గైర్హాజరైనట్లు 98.37% హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో బాలురు 197, బాలికలు 228 మంది పరీక్ష రాసినట్లు ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు.

## రజకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు - ఐలోనీ అభిషేక్



గీసుగొండ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): రజకులపై దాడి చేసిన పెత్తందారులపై హత్య నేరం కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోనీ అభిషేక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలోని గ్రామంలో మూడు రోజుల కిందట 18 –2–26 తేదీన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా,రజక కుటుంబం కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని,గ్రామ సర్పంచి అగ్రకుల పెత్తందారులు రజకులను దుర్భాషలాడుతూ,విచక్షణ రహితంగా రజకులపై దాడి చేసి,అసభ్య పదజాలం తో దూషించడం,రెండు నెలలు నిండిన పసిపాపన్ని నిర్దాక్షిణంగా,కిరాతకంగా కొట్టి పాపని చంపడం దురహంకారం అని లిపారు.వెంటనే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇటుక పట్టి కూలి మృతి



ములుగు క్రైమ్,ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్ సూర్య ): మృతుడు హాడు టండి జహంగీర్ జిల్లా ఒడిశా రాష్ట్రానికి చెందినవాడు రెండు నెలల క్రితం ఉపాధి కోసం ములుగు బండారుపల్లి శివారులోని జె హెచ్ ఎన్ ఇటుక బట్టీలు కూలీగా పనిచేస్తున్నాడని శనివారం ఉదయం ఒక వైద్యులను కలిసి వచ్చిన అనంతరము మృతుడు కనిపించకుండా పోయాడని ములుగు బండారుపల్లి, వరంగల్ పరిసర ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించలేదని తెలిపారు.ఆదివారం ఉదయం పదిగంటల సమయంలో బండారుపల్లి తీర కాలువలో ఒక మృతదేహం కనిపించినట్లు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం పంపించడం జరిగిందని ములుగు ఎస్సై తెలిపారు. మృతుని సంబంధించిన బంధువు మితాలాల్ టండి ములుగు స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. ప్రాథమిక విచారణలో స్నానం చేయడానికి కాలువ లోకి వెళ్లి ఈత రాక నీటిలో జారిపడి మరణించినట్లు తెలుస్తుందని ఈ మరణం పై ఫిర్యాదుదారుడు కుటుంబ సభ్యులు ఎటువంటి అనుమానం లేదని తెలిపారని ఎస్ఐ ములుగు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

### ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

మల్హార్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య : పేదల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు ప్రత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి హజరై లబ్ధిదారులకు మంజూరు ప్రత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం. గడ్డం క్రాంతి, బండి స్వామి, మేకల రాజయ్య, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు



సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్, ఇందారపు సారయ్య, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, కుంట సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రాజయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పగిడిద్దరాజు జాతర పోస్టర్ ఆవిష్కరణ

తాడ్వాయి ఫిబ్రవరి 22మేజర్ న్యూస్ సూర్య : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలంలోని యాపాలగడ్డ గ్రామంలో జరగనున్న అర్రెం వంశీయులు ఇలా వేల్పు పగిడిద్దరాజు జాతర మార్చి 4, 5, 6, 7 తేదీలో జరగనుండగా ఆదివారం సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్పా సుకన్య సునిల్ దొర,అర్రెం లచ్చు పటేల్, అర్రెం వంశస్థులు అప్పయ్య, లక్ష్మీనర్సు, నాగయ్య, సమ్మయ్య, కాంతారావు, బసవయ్య, బుచ్చయ్య, భిక్షం, నరేష్, రామారావు,సర్పంచ్ కల్తీ కృష్ణవేణి, సాయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో పాల్గొన్న గణపురం క్రీడాకారులు




గణపురం రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2026 రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో భాగంగా ఖమ్మంలో నిర్వహించిన పోటీల్లో గణపురం మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.సీఎం కప్ 2026 లోభాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల జిల్లా నుండి రాష్ట్రస్థాయి ఖమ్మం లో నిర్వహించిన బాల్ బ్యా ట్మెంటన్ క్రీడల్లో పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు కల్లూరి రాజ్ కుమార్, కల్లూరి సాగర్, పసునూటి అభిరామ్ ,కోచ్ మామిడిశెట్టి రవి క్రీడల్లో పాల్గొనేందుకు ఖమ్మం వెళ్లారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

తాడ్వాయి ఫిబ్రవరి 22మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలో ఆదివారం వెరువేరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన జరిగింది.తెలిసిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెంచగూడ గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ ఆదివారం ఉదయం తన స్వగ్రామం నుంచి తాడ్వాయి మండలం మేడారం జాతరలో భూపాలపల్లికి చెందిన తమ బంధువుల కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో పసర నుంచి తాడ్వాయి వైపు ద్విచక్ర వాహనం పై వస్తుండగా మార్గమధ్యంలో కొండపర్తి సమీపంలో బైక్ అదుపుతప్పి చెట్టు ఢీ కొని మృతి చెందారు.అలాగె ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన గుగ్గిల్ల నవీన్ అను యువకుడు తాడ్వాయి నుంచి ఏటూర్ నాగారం బైక్ పై వెళ్తున్న క్రమంలో తాడువాయికి కిలోమీటర్ దూరంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

## ట్రేడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ని సన్మానించిన తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి

### ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్

మల్హార్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచర్ల లోని రైతు వేదికలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి ని తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే మన వాడకు మన నాయిని కార్యక్రమం

## రెండేళ్ల ప్రగతి ఒకవైపు - భవిష్యత్ అభివృద్ధి మరో వైపు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ సూర్య: సమస్యల పరిష్కారానికే మన వాడకు మన నాయిని కార్యక్రమమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మన వాడకు మన నాయిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న కాలంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం కాజీపేట 47వ డివిజన్లో బల్దియా మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి విస్తృత పర్యటన నిర్వహించారు. పలు కాలనీలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.మొదట బూడిదగడ్డ ఈ ఎల్ సి లోకో షెడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. పైభాగం నుంచి వచ్చే నీరు డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక కిందికి వెళ్లడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గుర్తించారు. డ్రైనేజీ వెడల్పు పెంపుతో పాటు కొత్త డ్రైనేజీ నిర్మాణానికి రైల్వే శాఖ అధికారులతో సమన్వయం చేసి అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం కడిపికొండ రైల్వే బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులు, సమీప చెరువును పరిశీలించారు. బోడగుట్టలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. బోడగుట్ట చెరువు పరిసర ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితిని పరిశీలించి, తక్షణమే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇంపీరియల్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు.తదుపరి ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో డివిజన్కు చెందిన బూత్ కమిటీ సభ్యులు, ఏజెంట్లతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలతో భాగస్వామ్యం పెంపు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయిని మాట్లాడుతూ ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కార దిశగా అడుగులు వేయడం బాధ్యత అన్నారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు ఒకవైపు ఉంటే, రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగడం మరో వైపు. 26 డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించి ప్రతి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.పర్యటనలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





## సీతారాముల కల్యాణానికి గోటితో వడ్లు వలవడంలో పాల్గొనాలి

చిట్యాల, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్: భద్రాద్రి సీతారాముల కళ్యాణం కోసం ఆదివారం మండల కేంద్రంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షులు వేణు సింగ్ ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. వెంకట్రావుపల్లి (సి) హనుమాన్ ఆలయంలో గోటితో వడ్లు వలవడం కార్యక్రమానికి స్థానిక సర్పంచి తౌటం లక్ష్మి ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించి చిట్యాల చింతలపల్లి వరకు ఊరేగింపుగా వెళ్లి చింతలపల్లి హనుమాన్ ఆలయంలో పూజల నిర్వహించారు. భక్తులు స్వయంగా గోటితో వడ్లు వలవడం తలంబ్రాలు సిద్ధం చేయడం అనేది ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభవం ఆర్ఎస్ఎస్ ప్రముఖ్, బుర్ర సదయ్య





అన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ వడ్ల ప్యాకెట్ల పంపిణీ చేయడం ద్వారా లక్షలాది భక్తుల స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకి అందుతాయని ఈ సేవలో పాల్గొనడం వారి అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని ఈ యొక్క గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, తౌటం నవీన్, బైరం భద్రయ్య, శృంగారపు రంగాచారి, సామల రమేష్, రాయిని శ్రీనివాస్, వల్లాల ప్రవీణ్, మాసు రమేష్, తాటిపల్లి శ్రీనివాస్, కేంసారపు ప్రభాకర్, మహిళ భక్తులు పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన షైన్ సంబరాలు

హనుమకొండ, ఫిబ్రవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: బాలసముద్రంలో గల షైన్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సంబరాలు అంబరాన్ని తాకేలా కాళోజి కళాక్షేత్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గ్రూప్-1 ఆఫీసర్ శ్రీజ పాల్గొన్ని విద్యార్థుల ప్రతిభను, దాన్ని ప్రోత్సహించిన యాజమాన్యాన్ని ప్రశంసించారు. తాను షైన్ విద్యార్థిని కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం దీపప్రజ్వలనతో ప్రారంభమై, విద్యార్థులు నృత్యం, గానం, నాటికల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్సాహకరమైన గేమ్ షోలు వారి పిల్లలతో ప్రదర్శించే అవకాశాన్ని కల్పించారు. వార్షికోత్సవం పాఠశాలకు మరో విజయవంతమైన ఘట్టంగా నిలిచింది. కార్యక్రమంలో షైన్ పాఠశాలల చైర్ పర్సన్ ముగల కుమార్ యాదవ్, ప్రైమరి స్కూల్స్ కరెస్పాండెంట్ రమ , ప్రిన్సిపల్ సబిత, షైన్ ఇతర బ్రాంచీల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం

- కెనాల్ పనుల నిలిపివేత
- తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి - ఈర్ల పైడి



నర్సంపేట ఫిబ్రవరి 22, సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి నర్సింగాపురం ఇటుకలపల్లి నారక్కపేట రైతుల ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటుకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల డిసి -3 ఎల్ఎంసి కెనాల్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కెనాల్ దేవాదుల ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్యాకేజీ -5 డిసి -3 ఎల్ఎం సి(లిఫ్ట్ మెయిన్ కెనాల్) కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామం నుండి మేడపల్లి, ఇటుకలపల్లి, ఆకుల తండా, ముతోజుపేట మరియు రాజుపేట వరకు ఈ యొక్క కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని గత ఆరు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ మధ్యలోనే నిర్మాణం వదిలేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనాను సంబంధిత ఇరిగేషన్ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలని నర్సింగాపురం ఇటుకలపల్లి నారక్కపేట రైతులు కెనాల్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. లేనియెడల దశలవారీగా రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గొర్రె మొగిలి,వాడుకారి చంద్రావు,భూసాని నరసింహస్వామి , భర్తీపాక మధు నూకలమర్రి మహేందర్ బాలాజీ,ఇటుకలపల్లి గ్రామపంచాయతీ 9వ మరియు 10వ వార్డు మెంబర్లు ఈర్ల అనిల్ కుమార్ మరియు లింగదారి శంకర్ , రైతులు చెన్నమల ఆలోచన,ఓదెల ఐలయ్య ,ఓదెల అశోక్, జన్ను మధు,ఎదునూరి కుమారస్వామి, సోనబోయిన కుమారస్వామి, ఇండ్ల కొమ్మలు, మండల రాజు,ఎదురబోయిన మహేష్, బూస విజేందర్ ,లింగదారి విజేందర్ , పోగుల కుమార్ రైతులు పాల్గొన్నారు.

# కోలాహలంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- హాయ్..హలో ఫ్రెండ్స్ బాగున్నారా..
- ఏం చేస్తున్నారూ... ఎక్కడ ఉండేది...
- ఎంత మంది పిల్లలు.. పెళ్ళిలు చేశారా..
- మనుమళ్ళు-మనుమరాళ్ళు ఎందరు...






గార్ల, 22 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) జోరుగా.. హుషారుగా...ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి వివిధ ప్రాంతాల నుంచి తరలి 40 ఏండ్ల కొందట (1985-86) లో ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు పదవ తరగతి చదువుకున్న "నాటి విద్యార్థిని-విద్యార్థులు" ఆదివారం తరలి రావడంతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. స్థానికంగానే స్థిర నివాసాలు ఉంటున్న వారు వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్న తోటి "పూర్వ విద్యార్థులకు" సంతోషాలు ఉట్టి పడేలా.. ఆనందంగా..నవ్వుతూ.. ఎదురెలుతూ..ఆప్యాయతగా పలకరిస్తూ.. స్వాగతాలు పలుకుతూ.. స్కూలు ప్రాంగణంలోకి ఆహ్వానిస్తున్న తీరు చూపారులలో ఆనందం ఉరకలేసింది. స్కూలు ఆవరణంలో ఏర్పాటు చేసిన వేధిక పైకి ఒకరి తరువాత మరొకరు మైక్ చేత్తో పట్టి భార్య, పిల్లలు, భర్తలు, పిల్లలు ఏం చేస్తున్నారో.. సమ్మేళనంలో పరిచయాలు చేసుకున్నారు. ఆ నాడు చదువులు చెప్పిన, ఆటలు ఆడించిన ఉపాధ్యాయులు సీ హెచ్ జానికి రామయ్య, జీ అనంతరాములు, జీ సుశీల, ఎస్ సోమమ్మా, ఎడ్ల అప్పయ్య, రామన్న, ఇప్పుడు అదే పాఠశాలలో హెచ్ ఎం గా విధులు నిర్వహిస్తున్న శీలంశెట్టి వెంకటేశ్వర్లు తో పాటు 55 మంది విద్యార్థిని-విద్యార్థులు, నాటి ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులకు శాలువాలు, పూల మాలలు, బొకే లతో ఘనంగా సన్మానించారు. దీంతో 40 సంవత్సరాల నాటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతమైంది.





## గోండు తెగల దాహార్తికి చేయూత

- బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్



కొడకండ్ల ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కనకవాగు గ్రామానికి చెందిన గోండు తెగలు తాగునీటి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్ తెలుసుకొని పరిశీలించి తక్షణమే స్పందించి వారికి బోరు బావి ఉంది కానీ దానికి మోటర్ లేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గ్రహించి వెంటనే స్పందించి రూ.20 వేల ఆర్థిక సహాయంతో మోటార్ బిగించి వారి దాహార్తిని తీర్చారు. అందుకు ఆ గ్రామ గోండు తెగల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంబరపడి తాగునీటి సదుపాయం కల్పించిన బూర్గుల పౌండేషన్ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి విజయరాజు పురుషోత్తం ప్రశాంత్ శ్రీకాంత్ సిహెచ్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సహకార సంఘం అభివృద్ధికి కృషిచేస్తాం

- మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి
- ఘనంగా రెడ్డి సహకార సంఘ ఆత్మీయ సమ్మేళనం





నెల్లికుదురు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య) రెడ్డి సహకార సంఘంఅభివృద్ధి కొరకు ఐక్యంగా కృషి చేద్దామనిరెడ్డి సహకారసంఘం మండల అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డిఅన్నారు. ఆదివారం మండలంలోని పార్వతమ్మ గూడెంగ్రామంలో ఎం కె ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో రెడ్డి సహకార సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని నూతన సర్పంచ్ వార్డు మెంబర్లుగాఎన్నికైనరెడ్లను శాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూరెడ్డి సంఘసభ్యులు అంచలంచలుగా ఎదిగిఅన్ని సంస్థల్లో ఎదగడానికి ఐక్యంగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సర్పంచ్లు ఎదల్ల పూలమ్మ,నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి,ఇట్టే లీలదేవేందర్ రెడ్డి,కొండ జనార్ధన్ రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు నాయినిసత్యపాల్ రెడ్డి,ఎదల్ల యాదవరెడ్డి,పరిపాటి వెంకట్ రెడ్డి,వెన్నం యాదగిరి రెడ్డి,క్రాంతి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,సురేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి,యాకిరెడ్డి,సోమిరెడ్డి,సంతోష్ రెడ్డి,బోను సందీప్ రెడ్డి,వీరారెడ్డి,సంఘసభ్యులుతదితరులుపాల్గొన్నారు.

## సవార్ లచ్చమ్మ దేవతకు ప్రత్యేకపూజలు నిర్వహించిన సర్పంచ్ మాదరిప్రశాంత్



నెల్లికుదురు ఫిబ్రవరి22మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీరామగిరి గ్రామంలోసర్పంచ్ మాధరి ప్రశాంత్ఆదివారం గ్రామదేవతలను దర్శించుకుని సవర్ లచ్చుమ్మ దేవతకుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవతల ఆశీర్వాదం గ్రామస్తులందరిపై ఉండాలని,గ్రామ ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలనికోరుకున్నట్లు తెలిపారు. వారి వెంటఉప సర్పంచ్ సుమన్,మాజీ వార్డు మెంబర్లు ఆరెపల్లి రామచంద్రు, రాములు శ్రీనివాస్,కులపెద్దలు ఎడ్లవెంకన్న,బీరెల్లి శివ,బంధు వెంకన్న పాల్గొన్నారు.

# నవాబులకు ఎదురు తిరిగి గోల్కొండ కోటను
# కొల్లగొట్టిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు రమణ
- మహావీరుడు పాపన్నగౌడ్ విగ్రహాన్ని అందివ్వడం ఎంతో గర్వంగా ఉంది
- కందిమల్ల సతీష్





నెల్లికుదురు ఫిబ్రవరి22 మేజర్ న్యూస్(సూర్య) పేద బడుగు బలహీన వర్గాలను పీడించే నవాబులకు ఎదురు తిరిగి గోల్కొండ కోటనుకొల్లగొట్టినమహావీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అనికల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ అన్నారు. ఆదివారం మండలంలోనివావిలాల గ్రామకల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ నూతన విగ్రహాన్ని కల్లుగీత కార్మికసంఘంరాష్ట్ర, జిల్లానాయకు లతో ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రఅధ్యక్షులు రమణ, రాష్ట్రప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతివర్గం కోసంపోరాడిన మహావీరుడు మనపాపన్నగౌడ్ అని, ప్రతిగీత కార్మికుడు పాపన్న ఆశయ సాధనకు కృషిచేస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా సహకారాలు ఇవ్వాలనిఅన్నారు.ఎన్నో సంవత్సరాలుగాఎన్నో మీటింగులు, ధర్నాలకు గ్రామాలనుండివచ్చే వారిలో వావిలాల గ్రామగౌడన్నలు ముందుంటారని, పెద్ద పెద్ద మహాసభలలోకూడాక్రమశిక్షణతోఓపికగాసభ మొత్తం వీక్షించేదివావిలాల గ్రామకల్లుగీత కార్మికులు అనిఅన్నారు.ఎన్నోగ్రామాలలో ఆవిష్కరిస్తున్నామని అందులో కొన్ని తయారైనవి కూడా ఆవిష్కరించకుండా అలాగే ఉండిపోయాయని కారణాలుఅడిగితే గౌడ సంఘంలో వివిధ పార్టీల నాయకులు ఉండడం వల్ల అధికారపార్టీలు,ప్రతిపక్ష పార్టీలు అంటూపొత్తు కుదరక అలాగే ఉండిపోయాయని సమాధానం ఇచ్చారని అన్నారు.అలాంటి కారణాలు ఏమీ లేకుండా అందరితో కలిసిపోయివావిలాల గ్రామంలో విగ్రహ ఆవిష్కరణఅతి త్వరగా చేయడం చాలా ఆనందంగాఉందనిఅన్నారు.విగ్రహదాతగాకందిమల్ల సతీష్,టైల్స్ స్టీల్ రీలింగ్ దాతగాలూనావత్ నరేష్‌లు ముందుకురావడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకుకృషి చేస్తూప్రభుత్వం గౌడన్నలకు ఇచ్చిన వాగ్దానాలుఅమలుఅయ్యేవరకు పోరాడాలని అన్నారు. అనంతరం విగ్రహదాత సతీష్ మాట్లాడుతూ మహా యోధుడు వీరుడు అయినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని అందివ్వడంతనకు గర్వంగా ఉందని అన్నారు. గౌడసోదరులకుఎటువంటి సహకారాలు అందివ్వాలన్నా తాను ముందుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోకల్లుగీత కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు వెంకన్న,ప్రధానకార్యదర్శి వై వెంకన్న, మండల అధ్యక్షులు వీరగాని మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బైరుయుగేందర్,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు శోభన్, ప్రధాన కార్యదర్శియాకన్న,గ్రామ గౌడ సంఘ నాయకులునలమాస సోమయ్య,మద్దెల రాజేష్,నల మాస శ్రీనివాస్,నాలం మహేందర్,పొన్నం మహేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో ముదిరాజ్ సంఘం నాయకులు డ్యాగల సాంబయ్య - అనసూర్య ముదిరాజ్ ల కుమారుడు డ్యాగల వెంకటేష్ - మానస ముదిరాజ్ ల కుమారుడు శ్రీ విహాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకల కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో హాజరై చిన్నారిని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట మండల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్ రమణమ్మ, స్వరూప, శారద, సార స్వరూప, సుశీల తదితరులు పాల్గొన్నారు.



## సవార్ లచ్చమ్మ ఆశీస్సులతో ప్రజలంతా చల్లాగా వర్ధిల్లాలి

- ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్



మరిపెడ,ఫిబ్రవరి 22,మేజర్ న్యూస్(సూర్య):దళితుల ఆరాధ్యదైవం అయిన సవార్ లచ్చమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు.ఆదివారం మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలోని దళిత కాలనీలో సవార్ లచ్చమ్మ పండుగ వేడుకలకు డోర్నకల్ ఎమ్మెల్యే హాజరయ్యారు. అక్కడ కాలనీ వాసులతో కలిసి సవార్ లచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రామచంద్రునాయక్ మాట్లాడుతూ సవార్ లచ్చమ్మ పండుగను కాలనీ వాసులందరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రభుత్వం దళితులకు అండుగా ఉంటు వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముందుగా దళితులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దన్నారు.రెండో దశలో మంజూరు అయ్యే ఇందిరమ్మ ఇళ్లను ముందుగా దళిత లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. సవార్ లచ్చమ్మ ఆలయ అభివృద్ధికి తన వంత సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.స్థానిక సర్పంచ్ మల్లికంటి వసుపతి యాకన్న,మాజీ ఎంపీటీసీ మంద రమ్యరవి, మాజీ సర్పంచ్ దామెర్ల వీరన్న,కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద వెంకన్న,డాక్టర్ వెంకన్న,కొండ బక్కయ్య, చిత్రాల చంద్రయ్య,పోలెపాక గురువయ్య,బకర వెంకన్న, డ్రైవర్ వెంకన్న,దామెర్ల వెంకన్న,కొమిరె నాగన్న, వీరన్న పాల్గొన్నారు.

## వెన్నం రాఘవేందర్ రెడ్డి దశదినకర్మకు హాజరైన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య): ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా కు చెందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి దశదిన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి శివరాత్రి సంపత్ జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,మండల టౌన్ అధ్యక్షులు రాసామల యకయ్య, ఓర్సు బిక్షం మండల కార్యదర్శి సూర గంగాయ, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, వార్డు సభ్యులు పత్తేం వెంకన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్. రాజేష్ పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

- సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్



దంతాలపల్లి, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్ ఆదివారం నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు నీటి కొరత లేకుండా ఉండేలా నల్లాల బావి వద్ద 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు,కొత్త ట్రాన్స్ఫార్మర్ ద్వారా నీటి సరఫరా మరింత మెరుగుపడి, వేసవిలో ప్రజలకు గొప్ప ఉపశమనం లభించనుంది.గ్రామాభివృద్ధి ద్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిడతపల్లి మధుకర్,వార్డు సభ్యులు పంజా నరేష్,సుకన్య,స్వరూప,బోలేషా,ఏఈ ప్రవీణ్, లైన్‌మెన్ సైదులు,విలేజ్ హెల్పర్ ఉపేందర్ రెడ్డి,నాయకులు కాంతారావు,భాస్కర్, పురుషోత్తం, పర్శయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఎల్లయ్య,ఏసేబు గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అడవుల్లో తవ్వకాలు..

- గుప్త నిధుల కోసమేనా...
- మరి ఏదైనా పని కోసమా...
- అధికారులం అంటూ జెసిబితో అడవుల్లో తవ్వకాలు జరుపుతున్న గుర్తుతెలియని వ్యక్తులు..
- అడ్డుకొని ప్రశ్నించిన సీతానగరం గ్రామ యువకులు..



గూడూరు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య) : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అటవీ ప్రాంతాలలో శనివారం అర్ధరాత్రి తవ్వకాలు కలకలం రేపింది. రెండు కార్లు ఒక ద్విచక్ర వాహనం ఒక జెసిపి తో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు అర్ధరాత్రి అటవీ ప్రాంతాలలో తవ్వకాలను ప్రారంభించారు. రెండు దిక్కుల నాలుగు నుండి ఎనిమిది ఫీట్ల లోతు వరకు తవ్వి వదిలిపెట్టి నేషనల్ 360 హైవే రోడ్డు సమీపంలో మరో మారు తవ్వకాలు దొరుకుతున్న సమయంలో సీతానగరం గ్రామపంచాయతీ బండ ద్రసు తండాకు చెందిన కొంతమంది యువకులు గుర్తించి ఆ వ్యక్తులను ఆరా తీశారు. మేము అధికారులం ఇక్కడినుండి బియ్యం లారీ వెళుతుందని సమాచారంతో ఇక్కడ నిలబడ్డాము అని



సమాధానం ఇవ్వగ నిజమే అనుకున్నారు ఆ యువకులు. కానీ అడవి ప్రాంతంలో జెసిపి సహాయంతో తవ్వకాలను జరుపుతుంటే చూసి అవాక్కయ్యారు . అధికారులైతే అడివి ప్రాంతంలో జెసిబి తవ్వుతుంది అని అనుమానం ముచ్చి గట్టిగా ప్రశ్నించగా ఆ వ్యక్తులు తడబడ్డారు. ఈ విషయంపై స్థానిక అటవీ శాఖ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయగా అటవీశాఖ అధికారులు వచ్చేలోపు ఆ వ్యక్తులు పరారయ్యారు. అటవీ ప్రాంతంలో జరిపిన తవ్వకాలను చూసి అధికారులు షాక్ అయ్యారు ఈ తవ్వకాలు ఎందుకు చేశారో దేనికి కోసం చేశారా అనే సందిగ్ధంలో పడ్డారు. ఇది దాదాపు గుప్త నిధుల తవ్వకాలే కోసమని ఇది గుప్త నిధుల కోసం ఇచ్చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తవ్వకాలకు సంబంధించిన పూర్తి విషయాలు పూర్తి సమాచారంతో వెల్లడిస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# మెడికల్ షాపును ప్రారంభించిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్(సూర్య): ఆదివారం రోజునగూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పార్చుకున్న శ్రీ పద్మావతి మెడికల్ డజనరల్ స్టోర్ ను సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రసమల యకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాజేష్. షాజహాన్. తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి ప్రభుత్వ ఆస్తులపై కబ్జాల పర్వం

## - ఎస్సారెస్పీ కాలువ భూములపై దండయాత్రకు సిద్ధమైన ఆక్రమణదారులు





నల్లబెల్లి, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య, మండల కేంద్రమైన నల్లబెల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఎస్సారెస్పీ-డిబిఎం 38 కాలువ భూములు యదేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి. అధికారుల అవినీతి--నిర్లక్ష్య ధోరణి కారణంగా కబ్జాదారులు మరింత బెదిరింపుగా ముందుకు సాగుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న కాలువ భూముల్లో కొత్త కబ్జా కోసం రంగం సిద్ధమైంది. అక్కడ ఉన్న పంటకాలువను పైప్‌లైన్లతో పూడ్చివేసేందుకు మూడు రోజుల క్రితం భారీ పైపులు రహస్యంగా తీసుకొచ్చి భూమిలో ఉంచినట్లు వెల్లడైంది. దీనిపై అధికారులు స్పందించకపోవడంతో "మరో భారీ కబ్జా కేవలం రోజుల వ్యవహారమే" అని ప్రజల్లో చర్చ నడుస్తోంది. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పూర్తిగా విఫలమైందని చెప్పే పరిస్థితి నెలకొంది. నల్లబెల్లి మండల వ్యాప్తంగా అటవీ భూములు భూదాన్ భూములు (ప్రత్యేకంగా నందిగామ, రేలకుంట గ్రామాల్లో) చెరువుల శిఖాలు, ఎస్సారె-స్పీ కాలువ సరిహద్దు భూములు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ఆలయాల మాన్యం భూములు, ఒక్కటికాదు, అన్నింటికీ కబ్జాదారుల పంజా విరుచుకు పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా కంచెలు, అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తుండగా, కోట్ల రూపాయల విలువ చేసే భూములు బహిరంగంగానే కొల్లగొట్ట బడుతున్నాయి. ఇక వాటిని ఆపాల్సిన రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే ఉన్నారు. "ఇంత బహిరంగంగా జరుగుతున్న అక్రమాలు అధికారుల కంటికి కనిపించడం లేదా? లేక చూసీ చూడనట్టు వదిలేస్తున్నారా?" అనే ప్రశ్నలు మండల ప్రజల్లో మండుతున్నాయి. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి. అవి నశిస్తే నష్టం ఈ కాలానికే కాదు---భవిష్యత్ తరాలకూ ఉన్నతాధికారులు వెంటనే రంగంలోకి దిగకపోతే నల్లబెల్లి మండలం పూర్తిగా "కబ్జాల రాజధాని"గా మారిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

# పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

- పెండింగ్ బిల్లులతోపాటు ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలి
- టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత




పెద్దవంగర; ఫిబ్రవరి 22; (సూర్య న్యూస్); పిఆర్‌సి ని వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో టి పి టి ఎఫ్ పెద్ద వంగర మండల శాఖ అధ్యక్షుడు చిక్కాల సతీష్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి అధ్యయన తరగతులకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గడిచిన ఉద్యోగులకు ప్రకటించవలసిన పిఆర్సిని ప్రకటించకపోవడం దురదృష్టకరమని, ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇటీవల ప్రభుత్వం హామీ ఇచ్చిన హెల్త్ కార్డు విషయంలో ఉన్న సందేహాలను నివృత్తి చేసి వెంటనే ప్రకటించాలని, ఉద్యోగులకు మరణ శాసనంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. రానున్న తెలంగాణ బడ్జెట్ లో 20% నిధులు విద్యారంగానికి కేటాయించి భవిష్యత్తులో విద్యారంగాన్ని తెలంగాణలో కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉన్నదని హితబోధ చేశారు. ఈ అధ్యయన తరగతులకు ప్రారంభం ఉపన్యాసానికి వక్తగా విచ్చేసిన పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో కామన్ స్కూల్ గా చలామణి అవుతున్న జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను నిర్వీర్యం చేయడం కోసం కొత్త పేర్లతో వస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్, తెలంగాణ ఫౌండేషన్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వ విద్యారంగాన్ని బాగు చేయలేదని, కేవలం కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయడం వల్లనే సమాజంలో ఉన్న రుగ్మతలన్నీ తొలగించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాలాస్టి రమేష్, సిరిసిల్ల జిల్లా కౌన్సిలర్ భూపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సోమారపు ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సాంబయ్య, తాండ ప్రభాకర్ గౌడ్, కొండం జనార్ధన్, రాచకొండ ఉపేందర్, పెండ్లి రవీందర్ రెడ్డి, సంఘ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబ్య భాను పెద్దవంగర మండల కమిటీ సభ్యులు వల్లాల శ్రీనివాస్ దేవేందర్ నాయక్ యుగంధర్ ఎల్లా గౌడ్ సురేంద్ర కుమార్ ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలను కూడా చేపట్టాలి

**- వాకర్స్ ఇంటర్నేషనల్ -303 గవర్నర్ డాక్టర్ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్**



గూడూరు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య ) అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలను కూడా చేపట్టాలని వర్కర్ నేషనల్ 33 గవర్నర్ డాక్టర్ శ్రీ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఆదివారం ఉదయం డాక్టర్ అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వాకింగ్ గ్రౌండ్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్–303 గవర్నర్ డాక్టర్ శ్రీ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల వారి మధ్య తరతమ భేదం లేకుండా వారి మధ్య అంతరాలను, అసమానతలను దూరం చేసే వేదికగా వాకింగ్ గ్రౌండ్స్ నిలుస్తున్నాయని అన్నారు. వాకింగ్ పేరుతో గ్రౌండ్లో కలిసే వారంతా మంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా, పరస్పర ప్రేమాభిమానాలను పంచుకునే వ్యక్తులుగా ఉంటారన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు వాకర్స్ అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు కూడా చేపట్టాలని, ఇందు కొరకు వాకర్స్ ఇంటర్నేషనల్ వారి సహకారం కూడా ఉంటుందన్నారు. ఇటీవల వాకర్స్ ఇంటర్నేషనల్ నిబంధనలలో వచ్చిన మార్పుల నేపథ్యంలో చురుకుగా పనిచేసే వాకర్స్ అసోసియేషన్లను గుర్తించడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగానే వాకర్స్ ఇంటర్నేషనల్ లో సభ్యత్వం కలిగి ఉన్న గూడూరు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గంతో, సభ్యులతో ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారు ప్రతిజ్ఞ చేయించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి గూడూరుకి విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ గారిని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గారిని గవర్నర్ గారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కొమ్మాలు నాయక్ గారు, అసోసియేషన్ అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న గారు మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యత్వాన్ని గవర్నర్ చేతుల మీదుగా తీసుకున్నారు. అనంతరం ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అసోసియేషన్ గౌరవ సలహాదారు శ్రీ కన్న వెంకటేశ్వర్లు గారిని సామూహికంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ముయ్యబోయిన వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ , ఉపాధ్యక్షులు ఊకె లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు సహ కార్యదర్శి నునావత్ వీరన్న ప్రచార కార్యదర్శి వాంకుడోతు గోపీనాథ్ , క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్ కోశాధికారి బత్తుల శ్రీనివాస్ , గౌరవ సలహాదారులు సంగెపు స్వామి ఐలబోయిన వీరయ్య ముంజాల పూర్ణచందర్ , పేరాల రాము , గజ్జి మల్లయ్య , చెవలపల్లి దేవేందర్ రావు , బెజ్జం రమేష్ , మడిపెద్ది భాస్కర్ , వడ్డోజు రాజలింగాచారి లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రజక సంఘం అధ్యక్షుడుగా చంద్రమౌళి ఎన్నిక



కమలాపూర్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం గూడూరు గ్రామ రజక సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. రజక కులస్తుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సంఘం సభ్యులు చర్చించారు. అనంతరం రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవునూరి చంద్రమౌళి,ఉపాధ్యక్షులుగా అవునూరి నర్సయ్య,కోశాధికారిగా గుడికందుల మధు, ప్రధాన కార్యదర్శి గా గుడెల్లి రాజు, సహాయ కార్యదర్శి గా అవునూరి రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు గా అవునూరి తిరుపతి, అవునూరి రమేష్, అవునూరి తిరుపతి,అవునూరి శ్రీకాంత్,అవునూరి మహేందర్ లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రజక కులస్తుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం ముందుంటుందని తెలిపారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య కు పరామర్శ

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**



దేవరుప్పుల ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య గత కొన్ని రోజులుగా వెన్నెముక నొప్పితో బాధ పడుతూ ఇటీవలే శస్త్ర చికిత్స అనంతరం దేవరుప్పుల మండల కేంద్రంలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొన్న బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి వారి ఇంటికి వెళ్ళి సోమనర్సయ్యను పరామర్శించారు. వారి వెంట పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గడ్డం రాజు జోగు సుదర్శన్ ఉప్పుల సామ్రాట్ జోగు మధు ఉప్పుల మహేష్ నాగిల్ల నరసింహ తదితరులున్నారు.

## ఫైట్ ఫర్ బచ్చన్నపేట బంద్‌ను విజయవంతం చేయండి

**- ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యులు**

బచ్చన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట పట్టణంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయమైనది మరియు రహదారిపై ఉన్న వాణిజ్య వ్యాపారకులకు, పట్టణ ప్రజలకు మరియు పట్టణం గుండా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రహదారి గుంతలమయంగా మారి తద్వారా వచ్చే దుమ్ము ధూళి వలన పట్టణ ప్రజలు పలు రోగాల బారిన పడి ఆసుపత్రులపాలుఆవుతున్నారు. పై విషయమై ఇంతకు ముందు ధర్నాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యపై ఎలాంటి స్పందన లేదు. కావునా ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో బందూకు పిలుపునిచ్చారు. కావునా ఇట్టి బందూకు పట్టణ ప్రజలు, అన్ని పార్టీల నాయకులూ కార్యకర్తలు, అన్ని సంఘాల నాయకులూ సభ్యులు, రైతులు మరియు వాణిజ్య వ్యాపారులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధుడు మృతి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీ రామోజు వెంకటేశ్వర్లు (66) తన ఇంటి వద్ద పిండి మిషన్‌ను మరమ్మతు చేస్తుండగా అకస్మాత్తుగా కరెంట్ షాక్‌కు గురై కుప్పకూలారు. కుటుంబ సభ్యులు వెంటనే పరిశీలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు తెలిసింది. స్థానికుల కథనం ప్రకారం, గ్రామంలో 11 కె.వి. విద్యుత్ లైన్ ఇంటి సమీపంలో కిందకు వాలడంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యుత్ అధికారులను వివరణ కోరగా, విద్యుత్ ప్రసారమై మరణిస్తే శరీరంపై గాయాల ఆనవాళ్లు ఉంటాయని, పోస్టుమార్టం నివేదికలో వాస్తవాలు వెల్లడవుతాయని కొత్తకొండ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసిన ముల్కనూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సీఎం కప్‌లో ఆదిత్యకు బంగారు పతకం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ఏకేవీఆర్ కళాశాల విద్యార్థి మాడుగుల ఆదిత్య సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటాడు. ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం దక్కించుకున్నాడు. ఈ పోటీలో ప్రారంభం నుంచే ఆధిక్యం ప్రదర్శించిన ఆదిత్య చివరి దశలో వేగం పెంచి విజేతగా నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన పదవ తరగతి స్నేహితులు

**- అభినందనలను అందుకుంటున్న ఆదర్శ స్నేహబంధం**



ఆత్మకూరు ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో నెల్లుట్ల గోవర్ధన్ అకాల మరణం చెందినందున విషయం తెలుసుకున్న 1996- 97 పదవ తరగతి బ్యాచ్ తోటి స్నేహితుడు మరణించినందున అందరు కలిసి మరణించిన నెల్లుట్ల గోవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి గోవర్ధన్ కు నివాళులు అర్పించారు. ఈ గొప్ప స్నేహానికి ఈ గొప్ప ఔదార్యానికి చుట్టుపక్కల వారు ఇలాంటి స్నేహితులు కలకాలం చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తున్నారు. ఈ స్నేహితులు బరుపట్ల కిరీటి, బూర సూర్య ప్రకాష్, బూర బాలకృష్ణ, వై నాల రవీందర్ ,వంగ సురేష్, వంగాల భగవాన్ రెడ్డి, సానబోయిన శ్రీనివాస్, కందికొండ మల్లికార్జున్, మంతుర్తి రమేష్, మన్నుర్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం బీరప్ప నూతన పాలకవర్గ కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలో కొన్నె గ్రామంలోని కురుమ కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీరప్ప షీప్ బ్రీడర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కొన్నె గ్రామం సంస్థకు పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంస్థ అధ్యక్షులుగా కర్రె చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మైల రమేష్ ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరియు డైరెక్టర్లుగా ఓరుగంటి ఐలయ్య, చీర నరేష్, మల్గ అనిల్, మల్గ సురేష్ మరియు పోతరాజు బిక్షపత లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామం సంఘ పెద్దలు పాల్గొన్నారు.